

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 14, జూన్ 2025 పేజీలు - 8


# వెల వెలబోయిన వెల్‌నెస్ సెంటర్

**- మూడు నెలలుగామందులు లేవు - ఇబ్బందులు పడుతున్న రోగులు - ప్రతిరోజు 150 నుండి 200 లోపు ఓపి**

**- నెలల తరబడి పనిచేయని ఈసీజీ మిషన్, రక్తనమోనాలు సేకరించడం తప్ప టెస్టులు లేవు...**

**పనిచేయని మిషన్లు, వెయిట్ మిషన్, బిపి ఆపరేట్ పనిచేయవు - పట్టించుకోని అధికారులు**

నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్లో గత మూడు నెలలుగా షుగర్, బిపి మందులు లేక రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్‌లో నెలల తరబడి మందులు సప్లై లేకపోవడంతో వివిధ గ్రామాల నుండి వచ్చిన రోగులకు షుగర్, బిపి, నొప్పులకు, పుండ్లు, దురదకు వాడే టాబ్లెట్స్ కానీ ఆయింట్మెంట్స్ లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతునట్లు రోగులు పేర్కొంటున్నారు. రోజురోజుకు షుగర్, బీపిలతో ఇబ్బందులు పడుతున్న అనేకమంది రోగులు ప్రతినిత్యం వెల్ నెస్ సెంటర్‌కి వచ్చే వెనుతిరిగి పోతున్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ మందులు సరఫరా జరగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు మందులు లేకపోవడం మరోవైపు ఈసీజీ పనిచేయక, రక్తనమోనాలు చేసే యంత్రాలు పనిచేయకపోవడంతో వెల్ నెస్ సెంటర్‌కు వచ్చిన రోగులు నానా తంటాలు పడుతున్నారు. అదేవిధంగా బరువు చూసుకుని మిషన్, బీపీ ఆపరేటర్లు సక్రమంగా పనిచేయవు. వీటిని కూడా పట్టించుకునే నాథుడే కరువు అని రోగులు ఆరోపిస్తున్నారు. డాక్టర్లు నాడీ పట్టి చూడడం తప్ప మందు గోళీలు ఇచ్చే పరిస్థితి లేదు. వైద్యులు మాత్రం మందులు రాసిన, పరీక్షల నిమిత్తం ఈసీజీ, రక్త పరీక్షలు చేయాల్సి ఉందని రాసినప్పటికీ యంత్రాలు పనిచేయక పోవడంతో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ఆసుపత్రికి వచ్చిన రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెల్ నెస్ సెంటర్లో మందులు ఇస్తారని ఎంతో ఆశతో నెలల తరబడి ఎదురుచూసిన తమకు నిరాశ మిగిలిందని పలువురు పేర్కొంటున్నారు. ఆసుపత్రికి వచ్చి డాక్టర్కు చూపించిన తర్వాత మందులు రాస్తే ప్రైవేట్ మెడికల్ షాపుల్లోనే మందులను కొనుగోలు చేయవలసి వస్తుందని నెలకు వందల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెల్‌నెస్ సెంటర్‌కు ప్రతిరోజు రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ మందులు మాత్రం లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన రోగులు నరకయాతన పడుతున్నారు. ప్రతిరోజు మందులు వస్తాయనే ఆశతో ఆసుపత్రికి వచ్చి పోతున్నారు. ప్రైవేట్ మందుల షాపుల్లో మాత్రలు కొనుగోలు చేయలేక, ఈసీజీ, రక్త పరీక్షలు చేయించుకోవా లంటే వందలాది రూపాయలను వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






మిగతా 2లో

## రైతులు సాధారణ పంటలు కాకుండా...

# ఉద్యాన, వాణిజ్య పంటలు సాగు చేయాలి...

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ జిల్లా బ్యూరో

రైతులు వ్యవసాయం ద్వారా మంచి లాభాలు సంపాదించేందుకు ఎప్పుడూ పండించే సాధారణ పంటలు కాకుండా, ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పంటల వల్ల అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని అన్నారు. ముఖ్యంగా ఇటీవలి కాలంలో పలువురు రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తూ మంచి లాభాలను పొందుతున్నారని, నల్గొండ జిల్లాలో విభిన్న పంటలను పండించి అధిక ఆదాయం ఆర్జిస్తున్న రైతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, అంతాయగూడెంలో రైతు కమలాకర్ రెడ్డి సాగు చేస్తున్న "అంజీర"తోటను పరిశీలించారు. అంజీర ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారని ? పండిన పంటను ఎక్కడ అమ్ముతున్నారని ? మార్కెట్ ఉందా ? నీటి సౌకర్యం ఉందా ? ఫామ్ పాండు ఏమైనా నిర్మించుకున్నారా ? బ్రాండింగ్, మార్కెటింగ్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిది ఎకరాలలో అంజీర సాగు చేశామని, ప్రస్తుతం ఇది మొదటి పంట అని, 15 నెలలు అవుతున్నదని, ఈ జనవరి నుండి దిగుబడి మొదలయిందని, ఒక ఎకరాకు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, డ్రిప్ పద్ధతిలో నీళ్లు అందిస్తున్నామని, ప్రస్తుతం ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి వస్తున్నదని, సరాసరి ఎకరాకు లక్ష ఇరవై వేల రూపాయల లాభం వస్తున్నదని, స్థానిక మార్కెట్‌తోపాటు, చెన్నై, బెంగళూరు వంటి పట్టణాలకు పంపిస్తున్నామని, గతంలో వాటర్ మిలన్, బొప్పాయి, వంకాయ వంటి పంటలు పండించడం జరిగిందని, ఇప్పుడు వాటికి బదులుగా అంజీర తోటను పెంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంజీరకు బ్రాండింగ్

మిగతా 2లో

# పలువురు మంత్రులను కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌ని, నూతనంగా నియామకమైన షెడ్యూల్ కులాల అభివృద్ధి గిరిజన సంక్షేమం మైనార్టీల సంక్షేమం, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలసి లడ్డు ప్రసాదం అందజేశారు. అదేవిధంగా గొల్ల కురుమల జనాభా ప్రకారం గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో జరగబోయే అభివృద్ధి పనులు, పలు సమస్యలపై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంత్రులతో చర్చించారు.





సూర్య



# వెల వెలబోయిన వెల్‌నెస్ సెంటర్



(మొదటిపేజీ తరువాయి)

**రిటైర్ ఉద్యోగి బిక్షపతి...**

మూడు నెలలుగా ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్నానని రిటైర్డ్ ఉపాధ్యాయుడు బిక్షపతి పేర్కొన్నారు. డాక్టర్లు మందులు రాసిన వెల్‌నెస్ సెంటర్లో మందులు లేక వెనదురుగావాల్సి వస్తుందని ఇప్పటికీ పలుమార్లు ఆసుపత్రికి వచ్చి పోతున్న మందులు రావడం లేదన్నారు. మందుల సరఫరా పై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



**రిటైర్డ్ ఉద్యోగి సావిత్రి**

మూడు నెలలుగా వెల్ నెస్ సెంటర్‌కు వచ్చిపోతున్నప్పటికీ మందులు మాత్రం ఇవ్వడం లేదన్నారు. తాను రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నానని బస్సు, ఆటో ప్రయాణం చేస్తున్నానని తాను వృద్ధాప్యంలో ఉన్నానని పలుమార్లు రావడం పోవడం తప్ప మందులు ఇవ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వెల్ నెస్ సెంటర్లో సుమారు 33 మంది పనిచేస్తున్నారు. ముఖ్యంగా నలుగురు హౌస్ కీపింగ్ చేసే వారు ఉన్నప్పటికీ ఆసుపత్రులు శుభ్రత పాటించకపోవడం దురదృష్టకరమని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెంటర్లోని గదుల్లో ఎక్కడ వేసిన చెత్త చెదారం ఉంటున్నప్పటికీ శుభ్రత పాటించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వెల్ నెస్ సెంటర్లో మందుల కొరత ఒకవైపు అయితే శుభ్రత పాటించకపోవడం మరోవైపు కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మందుల సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవడంతోపాటు ఈసీజీ, రక్త పరీక్షల మిషన్లు, బరువు చూసే మిషన్, ఈపీఆపరేటింగ్ సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని వెల్ నెస్ సెంటర్‌కు వచ్చే రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉద్యాన, వాణిజ్య పంటలు సాగు చేయాలి...

(మొదటిపేజీ తరువాయి)

చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని, అలాగే మార్కెటింగ్‌లో సహాయం చేసే అంశం, స్థానిక స్వయం సహాయక మహిళా సంఘాల సహకారంతో వీలైతే ఒక రైతు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి దాని ద్వారా మార్కెటింగ్ కు చర్యలు తీసుకోవాలని, ప్యాకింగ్ హౌస్‌కు ఆర్థిక సహాయం అందించే విషయం పరిశీలించాలని ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డిని ఆదేశించారు. జిల్లాలో అంజీర తోపాటు, ఇతర ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు పండిస్తున్న రైతుల పంటలకు బ్రాండింగ్ కల్పించే విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాలని, స్వయం సహాయక బృందాలతో అనుసంధానం చేసుకుని రైతులకు మంచి ధర వచ్చేలా, మార్కెటింగ్ లభించే విధంగా లేబులింగ్ చేసి పంపించేలా ఉన్న అవకాశాలు అన్నింటిని పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతు కమలాకర్ రెడ్డి సుగుణమ్మ దంపతులను శాలువాతో సన్మానించారు. వారు పండిస్తున్న అంజీర తోట బాగుందని, వీరిని చూసి ఇతర రైతులు కూడా ముందుకు రావాలని ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్, మొక్కలకు సబ్సిడీపై ఆర్థిక సహాయం అందించేందుకు అవకాశాలు ఉన్నాయని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకొని ఉద్యాన, వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని, వీటి ద్వారా ఎక్కువ ఆదాయంపొందవచ్చునని తెలిపారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి అనంత రెడ్డి, తహసిల్దార్ పరశురాం, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## – వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాధిక అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాధిక అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామం నుండి హుజూర్‌నగర్‌లోని యాదగిరి లక్ష్మీనరసింహాస్వామి రైస్‌మిల్ వరకు జరుగుతున్న



రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామంలో సిసి రోడ్లను పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పద్మ,గిరిజాకుమారి, గ్రామస్తులు నాగరాజు, మల్లిఖార్జున్,నరేష్,మట్టయ్య పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు

## – ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచాలి

## – జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

*భువనగిరి జిల్లా బ్యూరో*



కార్పొరేట్ కళాశాలలో దీటుగా జిల్లాలో ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు అధికమించాయని, అందుకోసం విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య మెరుగు పరచాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి ఆదేశించారు.బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కళాశాల ప్రిన్సిపల్ లతో రెవెన్యూ అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల వారిగా ఇచ్చిన అడ్మిషన్ల టార్గెట్ ను ఎన్ని అడ్మిషన్లు వచ్చాయని సమీక్షించారు.ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారికి మంచిగా అర్థం అయ్యే విధంగా నాణ్యత తో కూడిన బోధన అందించాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విదార్థి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం అందిస్తున్న సకల సౌకర్యాల,బోధన గురించి తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. విద్యార్థులు ఒక ఉన్నతమైన స్థానంలో ఉండే విధంగా పేద విద్యార్థులకు లెక్చరర్ మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని విద్యార్థులకు అంతకమించినది ఇంకొకటి ఉండదన్నారు.టీచర్లు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు. విద్యార్థులకు స్లిప్ టెస్ట్‌లు పెట్టి అందులో వెనుకబడిన వారిని కేటగిరి వైజ్ గా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలిచి లెక్చరర్ల, తల్లిదండ్రులకు శాశ్వత పరిష్కారం కోసం సమాజంలో ఒక మంచి గుర్తింపు పొందాలని కోరారు.ఈ సమీక్షలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడి సెంటర్లలో చిన్నపిల్లల సంఖ్య పెంచాలి

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లల సంఖ్య పెంచి, అన్ని సౌకర్యాలు అందించి, స్కూల్‌కు వెళ్లే విధంగా తీర్చిదిద్దేందుకు అంగన్వాడీ కార్యకర్తలు తగిన చర్యలు తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ నజీ మోనిష అన్నారు.తుర్కపల్లి మండలం మాదాపూర్ సెక్టార్ ముల్కలపల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ ఆధ్వర్యంలో ప్రీస్కూల్ తల్లులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లకు వచ్చే పిల్లలకు ఆటపాటలతో కూడి న విద్య వర్క్ బుక్స్ రాయించడం జరుగుతుందని, పిల్లలకు మంచి అలవాట్లను నేర్పించాలని తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతి బుధవారం పిల్లలకు ఎగ్ బిర్యానీ పెట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వి.సులోచన, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆయా కె.మాధవి, గర్భిణీలు, బలంతలు, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## – ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తప్పవు

## – జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

*భువనగిరి జిల్లా బ్యూరో*



బాల కార్మికుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పరంగా కఠినంగా చర్యలు ఉంటాయని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు హెచ్చరించారు. శుక్రవారం మహిళా శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. బాలకార్మిక నిర్మూలన దినోత్సవానికి సంబంధించిన పోస్టర్స్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ బాల కార్మిక చట్టాల గురుంచి, కర్మగారాలు ఫ్యాక్టరీ. హొటల్స్. కిరాణషాపులు. ఇటుకబట్టీలు. కోళ్ల ఫారాలలో 18 సంవత్సరాల లోపు బాలలను పనులలో పెట్టుకున్నట్లయితే యాజమనులపై కేసులు నమోదు అవుతాయని.ఒకవేళ పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే 2 సంవత్సరాల జైలు శిక్ష 50 వేల రుపాయాల జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి గ్రామాలలో, పట్టణాలలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాల గురించి అవగాహన కార్యక్రమాలు జరిపించాలన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు ర్యాలీలో పాల్గొని షాపు యజమానులు బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదని కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ నాగిరెడ్డి, డిఐఈఓ రమణీ,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి,సిడీపిఓ శైలజ, ఏఎల్ఓ మోయిజుద్దీన్,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖీ విభాగం డిఎల్ఎస్ఏ సిబ్బంధి, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంధి, స్కోప్ ఎన్జిఓ, అంగన్వాడీ టీచర్లు, విద్యాశాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో ప్రతిష్టించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి, గోదాదేవి, పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు కారంపూడి నర్సింహా చార్యులు, అరుణ్ కుమార చార్యులు,మనసా వెంకట రమణచార్యులు, పారునంది లక్షణమూర్తిచే అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. శాంతి పాఠం, ద్వారపూజ,మూర్తికుంభ ఆరాధన హోమం,నిత్య పూర్ణాహుతి, స్వామి వారి కళ్యాణము అనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత ఎగుమటి రాంరెడ్డి,అరుణ దంపతులు యగశాలకు సుమారు 3 లక్షల రూపాయలు ప్రకటించగా స్థల దాత సూరం సోమిరెడ్డి రమాదేవి ఆలయ అర్చకుల నివాస గృహం కై 25 లక్షల వరకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ. తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముప్ప వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, కోశాధికారి ఆమనగంటి వెంకట్ రెడ్డి, వైస్ ఛైర్మన్ లు కొప్పుల కరుణాకర్ రెడ్డి,గుండా మల్లేష్, మొగుళ్ల పెల్లి సోమయ్య,గుండా బాలాజీ,మెట్టు మంగేష్, మర్రి జయశ్రీ,సోలిపురం శైలజ, ముప్ప తిరుమల్ రెడ్డి, కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.



### 30 నెలలు నిండిన పిల్లలందరిని

# అంగన్వాడి కేంద్రాలలో చేర్పించండి

### నల్గొండ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో 30 నెలలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని నల్గొండజిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం గట్టుప్పల మండల పరిధిలోని వెలమ కన్నే గ్రామంలో 1,2 అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట-అంగన్వాడి బాటలో భాగంగా పోషణ వాటిక కార్యక్రమం లో కిచెన్ గార్డెన్ నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో బాలింతలకు గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా ఉండాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యానందిస్తారని అలాగే పౌష్టికాహారం కూడా అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ లావణ్య కుమారి, ఏసీడీపిఓ వెంకటమ్మ.సూపర్వైజర్ శివేష,జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు సుభాష్, మహేష్ . విఓఏ స్వరాజ్యం. రిజ్వాన, వి ఓ అధ్యక్షురాలు మీరాభి. అంగన్వాడీ టీచర్స్ వనజ సంతోష.,యూత్ సభ్యులు రావుల ఎల్లప్ప ,మహేష్ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### అర్హులైన నిరుపేదలందరికీ

# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే ప్రభుత్వం లక్ష్యం

### - ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

### - కల్వకుంట్లలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే ప్రభుత్వం లక్ష్యం అని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో రావుల గీత భర్త రావుల గణేష్, చికూరు కావ్య భర్త చీకురు వెంకన్న మరియు చీకూరి యాదగిరి తండ్రి చేకూరి నరసింహ లకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒకటన్నారు.ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు.మొదటి విడతలో రాని లబ్దిదారులకు రెండవ విడతలో ఇందిరమ్మ ఇళ్లు వస్తాయన్నారు ఎవరు కూడా అదేర్యపడవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎండిఓ విజయభాస్కర్, ఎంపీఓ కే.స్వరూప రాణి, పంచాయతీ సెక్రెటరీ మమత, హౌసింగ్ ఏఈ అనిల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఓబీసీ జిల్లా కాంగ్రెస్ నాయకులు బూడిద లింగయ్య, గ్రామం తాజా మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బొందు రవి, ఐతదోని యాదయ్య, మేక మధుసూదన్ రెడ్డి,పుల్కరం రాములు, పగిళ్ల మధు, అబ్బనబోయిన యాదయ్య, మేక యతీష్ రెడ్డి, ఎడ్ల యాదయ్య, రావుల గోపాల్, వరికుప్పల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం నాడు గ్రామ గ్రామాన

# ఎమ్మార్పీఎస్ దిమ్మెల నిర్మాణం పూర్తి చేయాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలుకూరు మండల ఇంచార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదిగ



చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిలుకూరు మండలంలో ప్రతి గ్రామ గ్రామంలో జెండా దిమ్మెలు నిర్మాణం చేయాలని మాదిగల దైవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేశాడని ప్రతి సంక్షేమ పథకంలో మందకృష్ణ మాదిగ పోరాటం ఉందని మాదిగ జాతి కోసం పోరాడుతూనే సమాజంలో సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తికి పద్మశ్రీ రావడం ఎంతో సంతోషదాయకమని ఆ పద్మశ్రీ పేద వర్గాలకి వచ్చిందని జాతి కోసం చేసిన పోరాటాన్ని గ్రామాలలో తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని దానిలో భాగంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రాస్తావాన్ని చూపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చిలుకూరు మండల కో ఇంచార్జ్ ఏపూరి సత్యరాజ్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్దిల శీను మాదిగ, కోదాడ టౌన్ మైనార్టీ అధ్యక్షులు షేక్ మౌలానా, మండల అధికార ప్రతినిధి మాతంగి వీరస్వామి మాదిగ, మండల కో ఆర్డినేటర్ మేరీగా రామారావు మాదిగ, మల్లెపంగు ఉపేందర్ మాదిగ, కందుకూరి రాకేష్ మాదిగ, కాంపాటి శీను మాదిగ, నందిగామ సైదులు మాదిగ, నూక పంగు వీరబాబు మాదిగ, సిద్దెల రాములు మాదిగ, నందిగం తిరపయ్య మాదిగ, మల్లెపుంగు నారాయణ మాదిగ, నేలమర్రి రాములు మాదిగ, నందిగం శ్యామ్ మాదిగ, గజ్జి మహేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటిని కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది

### - పచ్చిపాల రామకృష్ణ యాదవ్



మునగాల, మేజర్‌న్యూస్ : మంచినీటిని కొనుక్కోవలసిన దుస్థితికి దేశం దిగజారిం దని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం మునగాల ఎంపీడీవో పండిట్ దీన్ దయల్‌కి డిమాండ్లతో కూడిన వినపత్రం సమర్పించి మాట్లాడుతూ యాజకులు మతిస్థిమితం లేని వారు పేద ప్రజలు డబ్బులు లేక మంచి నీళ్లు కొనుక్కోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇప్పటికైనా మిషన్ భగీరథ వారు పబ్లిక్ ప్రాంతాలలో పబ్లిక్ నల్లాలు పెట్టించి ప్రజల దాహార్తిని తీర్చాలని అలాగే బోరింగులు కూడా వేయించి మంచినీటి వసతిని కల్పించాలని అన్నారు ఇలా చేయడం వల్ల పక్షులకు కూడా కొంతమేరకు ఉపశమనం దొరుకుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారం యంత్రాంగం నిర్ణయం తీసుకొని పబ్లిక్ నల్లాలు బోరింగుల వేయించడం మీద దృష్టి పెట్టి ప్రజల దాహార్తిని తీర్చాలని ఆయన అన్నారు.

# ప్రమాదకరంగా సెయింట్ మేరీస్ పాఠశాల బస్సు

### చిన్నపిల్లలకు పొంచి ఉన్న పెనుముప్పు

### మొద్దు నిద్రలో అధికార యంత్రాంగం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నప్పటి నుంచే ఉన్నత విద్యాభ్యాసం అందించాలని పాఠశాలలను వెతికే పనిలో ఉంటారు. వారిని ఆకర్షించే పనిలో ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు గ్రామాలకు వెళుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీని కొంతమంది ప్రైవేట్ పాఠశాలలో విద్య బాగుంటుందన్న ఫోబియాలో తల్లిదండ్రులు వెళ్తున్న పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో ఉన్న సెయింట్ మేరీస్ ప్రైవేట్ పాఠశాల బస్సు ఒక అద్దం పూర్తిగా లేకుండా ఎటువంటి రక్షణ ప్రమాణాలు పాటించకుండా దర్శనం ఇవ్వడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తీసుకుంటున్న ఫీజులకు సరిపడా విద్యార్థులకు రక్షణ చర్యలు ఏర్పాటు చేస్తున్నాయా అనే ప్రశ్నలు ఉన్నాయి. జిల్లాలో పలుచోట్ల స్కూల్ బస్సు కిటికీలోనుంచి కింద పడి పిల్లలు మరణించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఆ సంఘటనల నుంచి సంబంధిత అధికారులు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఏం నేర్చుకున్నాయి.? విద్యావ్యవస్థ ఏం పని చేస్తుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బస్సు అంటే ఒక ఫిట్నెస్ ఏనా..? దానికి అద్దాలు ఎలా ఉన్నా పర్వాలేదా..? గ్రిల్ అవసరం లేదా..? దీనిపై రవాణా అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదు.? సంబంధిత అధికారులు మొద్దు నిద్రలో ఉండడం చేతనే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. దీనిపై మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తక్షణమే స్పందించి రక్షణ చర్యలు ఏర్పాటు చేయని స్కూళ్లపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడుగా వందనపు ఆంజనేయులు

### రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్య ఐక్యతకు కృషి చేస్తా

### వందనపు ఆంజనేయులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం ఆర్యవైశ్య మహాసభ సమావేశాలు మాల్ ఊరే యాదయ్య గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన వందనపు ఆంజనేయులు ఆర్యవైశ్య మహాసభ చింతపల్లి మండల అధ్యక్షులుగా అందరు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గోడకొండ్ల, వీటి నగర్‌కు చెందిన ఊరే సురేష్ మండల ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా కొరివి యాదగిరి,, ఉపాధ్యక్షుడిగా కొక్కొండ అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీశెట్టి శ్రీనివాస్, నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్ ముచ్చర్ల యాదగిరి, చింతపల్లి సాయిబాబా గుడి చైర్మన్ ధనుంజయ, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, చింతపల్లి మండల బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు దాచేపల్లి. మధు, ప్రసాద్, ఉప్పల మోహన్, వి.కే.శ్రీను, కొరివి రాధాకృష్ణ, యాదయ్య, వంగాల రమేష్, మాల్ పట్టణానికి చెందిన పోలిశెట్టి సత్యనారాయణ, శ్రీను, వాస శ్రీనివాస్, బండారు. సీతారాములు, మానాల శ్రీను, ఉప్పల రమేష్, మంచికంటి శంకర్,కే. వేణు మాల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు, చింతపల్లి మండలంలోని ఉన్న అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బాహుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు మార్కవుట్(గ్రౌండింగ్) చేసి, భూమి పూజ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ శ్రీరాములు, ఎంపీడీవో నవీన్ కుమార్ మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, బాహుపేట గ్రామ శాఖ అధ్యక్షులు మోటే శంకర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొరటికంటి సిద్దులు, కంకల భాస్కర్, గజం స్వామీ, గణేష్, పంచాయతీ సెక్రటరీలు పాల్గొనడం జరిగింది.

# పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం


## – కాంగ్రెస్ నేత బూడిద నాగరాజు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గూడు లేక గోస పడుతున్న పేదలు సొంత ఇల్లు నిర్మించుకోవాలనే ఆశయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు యువ నాయకుడు బూడిద నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణ, మండల పరిధిలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని, ముగ్గు పోసుకున్న వాళ్లు ఆలస్యం చేయకుండా ప్రభుత్వం అందిస్తున్న డబ్బులతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని, అధికారులు ఎప్పటి కప్పుడు నిర్మాణాన్ని పర్యవేక్షిస్తారని, వారు సూచించిన విధంగా ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య సారధ్యంలో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత ముందుకు వెళుతుందని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన శాసన మండలి చైర్మన్

చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రతి పేదవారి ఆరోగ్యం కాపాడడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఎండి జహంగీర్ అరవై వేల రూపాయలు, పంతంగి నిర్మల ముప్పై ఆరు వేల ఐదు వందల రూపాయలు, సుంకరి చొక్కాయ్య పన్నెండు వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమమం లో ఆయన వెంట చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, మర్రి రమేష్, అనంతుల శంకర్, రాము తదితరులు పాల్గొన్నారు.



# రజకులకు మోడ్రన్ దోబీ ఘాట్లను నిర్మించాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : పెండింగ్‌లో ఉన్న మోడ్రన్ దోబిగాట్లను ప్రభుత్వం వెంటనే నిర్మించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17 వ తేదీ న చేపట్టే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వం ఇచ్చే ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు కరెంటు వాళ్ళ వేధింపులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు యాదయ్య, మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, నలపరాజు శేఖర్, రాములు, శేఖర్, వెంకటయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికురాలుకు హ్యాండ్ బ్యాగ్‌ను అందజేసిన కండక్టర్



చిట్యాల, మేజర్‌న్యూస్ : బస్సులో మర్చిపోయిన హ్యాండ్ బ్యాగ్‌ను కండక్టర్ భద్రపరిచి ప్రయాణికురాలికి అప్పగించాడు. నల్గొండ నుండి భువనగిరి వెళుతున్న నార్కట్పల్లి డిపో ఆర్డినరీ బస్సులో ఎల్లారెడ్డిగూడెం నుండి చిట్యాలకు వచ్చిన ప్రయాణికురాలు బస్సులో హ్యాండ్ బ్యాగ్ ను మర్చిపోయి దిగింది. బస్సు వెళ్లిన తర్వాత చిట్యాల కార్గో నిర్వాహకుడు దశరథకు విషయం తెలియపరచగా ఆయన వెంటనే స్పందించి సమాచారం అందించాడు. కండక్టర్ కొలను చెలిమి జంగయ్య బ్యాగును భద్రపరిచి ప్రయాణికురాలికి రామన్నపేటలో అందించాడు.

# రెడ్డీస్ ల్యాబ్ కార్మికులకు 13030 వేతన పెంపు

## మాజీఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : కార్మికుల సంక్షేమాని కోసం సిఐటియు రాజీలేని పోరాటాల నిర్వహిస్తుందని దానిలో భాగంగానే డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ యూనిట్ ఫైవ్ పెద్దదేవలపల్లిలో పర్మినెంట్ కార్మికులకు ఉన్న వేతనం పైన 13030 రూపాయలు పెంచుతూ అగ్రిమెంట్ చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు హైదరాబాదులో జెసిఎల్ సమక్షంలో అగ్రిమెంట్ జరిపి పరస్పర ఒప్పంద పత్రాలు తీసుకోవడం జరిగిందన్నారు యూనిట్ ఫైవ్ యాజమాన్యం కృష్ణారావు వంశీకృష్ణ అంజయ్య చర్చలో పాల్గొన్నారని చర్చలు ఉత్సవ పూర్వకాలంలో విజయవంతమైన తెలియజేశారు యాజమాన్యాలు కార్మికులు హక్కులను విధులను గుర్తిస్తే ఎంతటి విజయాలైన సాధించవచ్చున్నారు. జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున హాజరై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ.శ్రీను, ఎస్.వేణుగోపాల్, సత్యనారాయణ, ప్రసాద్, సింగం సైదులు తదితరులున్నారు.



### ఇళ్లు లేని వారందరికీ

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## బీఆర్ఎస్ పాలనలో దగాపడ్డ ఇళ్లు లేని నిరుపేదలు

## సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌దే

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి





బీబీనగర్, మేజర్ న్యూస్ : ఇళ్లు లేని ప్రతీ పేదవారికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కువార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఆర్‌జీ ఫంక్షన్ హాలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మండల వ్యాప్తంగా 717 మంది లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ హనుమంత్‌రావు, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి మంజూరీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయంతో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఇళ్లు కూడా కట్టించిన పాపానపోలేదని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వస్తే ప్రతి పేద వారందరికీ సొంతింటి కల నేరవేరుస్తామని చెప్పి విధంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుంపటి చేయడమే కాకుండా డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని నీటి మీద రాతలాంటి మాయ మాటలు చెప్పి పేదలను మోసం చేసిందని అన్నారు. పదేళ్ల పాలనలో సంవత్సరానికి గ్రామానికి ఒక్క ఇళ్లు ఇచ్చిన నేటికి గ్రామాలలో ఇంత మంది ఇళ్లులేని లబ్దిదారులు ఉండేవారు కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 2సంవత్సరాలు పూర్తికాక ముందే భువనగిరి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం అందులో బీబీనగర్ మండల వ్యాప్తంగా మొదటి విడుదలోనే 717 ఇండ్లు మంజూరు కావడం హర్షనీయమని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా పండుగ వాతావరణం ఏర్పడిందని నిరుపేదల సొంతింటి కల నెరవేరిందని వారి కళ్లల్లో ఆనందం కనబడుతుందని అన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500కే గ్యాస్ సిలిండర్ల పంపిణీ,రైతులకు 2లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు 500 బోనస్,రైతు భరోసా,రేషన్‌కార్డు,అంతేకాదు దేశంలో ఎక్కడలేని విధంగా ప్రతి పేద కుటుంబ శ్రీమంతులు తినే సన్న బియ్యం పంపిణే చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీ ఘనత అని అన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలు ముందుకు వస్తాయని తెలిపారు. అదేవిధంగా బునాదిగాని కాల్వం మరమ్మతులకు 500 కోట్లు మంజూరు చేయించానని దాంతో బునాదిగాని కాల్వ పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు పూర్తి స్థాయిలో అందించడమే లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారందరూ వెంటనే ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిర్మాణంలో ఆలస్యం చేస్తే ఆ ఇళ్లును వేరే ఇళ్లు లేని వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుహాసిని. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, నాయకులు గడ్డం బాల్ రెడ్డి,సందిగారి బస్వయ్య,పంజాల వెంకటేష్ గౌడ్,చెరుకు అచ్చయ్య గౌడ్,బండారు ఆగమయ్య గౌడ్,దండెం ప్రభాకర్,కడెం రాజేష్ బాబు,యూత్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,ఉప్పలాంచి శ్రీకాంత్,గూడూరు నిఖిల్ రెడ్డి,బద్దం వాసుదేవ రెడ్డి,కొలను నిఖిల్ రెడ్డి,రాం కొండల్,సోమ శివ,శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామాల పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈనెల 20 వరకు రైతు భరోసా పథకం దరఖాస్తు స్వీకరణ



మునగాల, మేజర్‌న్యూస్ : వ్యవసాయ శాఖ రైతు భరోసా పథకం వానాకాలం 2025 కు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.రాజు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకం కట్ ఆఫ్ ఈనెల 5వ తేదీ లోపు వచ్చిన రైతులు పథకానికి అర్హులన్నారు. రైతు భరోసా అప్లికేషన్ ఫారం, పట్టా దారు పాసు పుస్తకం, ఆదార్ కార్డ్, బ్యాంకు అకౌంట్ పుస్తకం జిరాక్స్‌లు తమ యొక్క క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకి అందజేయాలన్నారు. రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోడానికి చివరి తేది ఈనెల 20 వరకు అని తెలిపారు. గతంలో రైతు భరోసా పథకానికి డబ్బులు వచ్చిన రైతులు ఎటువంటి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో రైతుబంధు వస్తూ ఒకవేళ బ్యాంక్ అకౌంట్ మార్చుకోవాలి అనుకున్న రైతులకు కూడా దరఖాస్తు ఇవ్వాలి అని తెలిపారు.

# జియంపియస్ సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలి



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల మేకల పెంపకందారుల ప్రాథమిక సహకార సంఘాలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ముదిరాజ్ భవనంలో గొర్రెల మేకల పెంపకందారుల మండల సదస్సు బుడమ శ్రీశైలం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మద్దెపురం రాజు మాట్లాడుతూ సకాలంలో గొర్రెల మేకల పెంపకందారులకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిరాధరణకు గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 421 గ్రామాలు 344 సొసైటీలలో 24,890 మంది సభ్యులు ఉండగా వీటిలో ప్రభుత్వానికి 71 సంఘాలు ఎన్నికలు జరపాలని దరఖాస్తు చేసుకోగా 37 సంఘాలకు మాత్రమే అధికారికంగా ఎన్నకలు జరిపారని తెలిపారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలు 100 రోజులలో గొల్ల కురుమల ఖాతాలో 2 లక్షలు జమ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ గెలిచి 18 నెలలైనా అమలు చేయలేదన్నారు. గొర్రెల భీమా, గొర్రెల కాపరులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసియస్ ఛైర్మన్ గూదె బాలనర్సింహ, జిఎంపియస్ మండల కార్యదర్శి జెట్ట చిరంజీవి,బి.రాజు,ఎమ్.రమేష్, రాసాల మల్లేష్,గుజ్జ క్రిష్ణ, మోటె బీరప్ప, మచ్చాని బీరప్ప ,చీరబాల్‌రాజు,బుడమ వెంకటేష్, దండెబోయిన కొండల్, దేవతల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి నియమితులైన

# సుబ్బారావును సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన ఈడ్పుగంటి సుబ్బారావును ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నియమించిన విషయం విదితమే. కాగా శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ రాధిక అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో టిపిసిసి అధికార



ప్రతినిధి, పిఏసిఎస్ ఛైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి మచ్చ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ సభ్యులు బత్తుల సైదిరెడ్డి, తోడేటి శ్రీనివాసరావు, మోదాల వెంకన్న, లచ్చిమళ్ల నాగేశ్వరరావు,గజ్జెల కొండారెడ్డి, నట్టె జానకిరాములు, నందిపాటి కోటయ్య,భూక్యా రాయ్‌సాల్, చక్కెర వెంకటరెడ్డి,జవ్వాజి రామ చంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యరగాని గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసనాల నాగసైదులు, బారు వెంకటేశ్వరరావు,రాగం లింగయ్య, సోమగాని నాగేశ్వరరావు, సోమగాని నరేష్, సోమగాని మట్టపల్లి,గూడెపు వెంకటనారాయణ ,షేక్ అజ్మతుల్లా,మొక్క ఆదినారాయణ, పసుపులేటి జోగేశ్వరరావు, షేక్ జానిమియా, గల్లా నాగయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## రైతులతో మాట్లాడి రెవెన్యూ సదస్సులతో

# భూ సమస్యలు పరిష్కారం

### ఆర్డీఓ రమణారెడ్డి




గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయని ఆర్డీఓ రమణారెడ్డి అన్నారు. శుక్రవారం గుర్రంపోడ్ మండలంలోని ముల్కలపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు ఇవ్వలేని వారు ఈనెల 20 వరకు తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వవచ్చని పేర్కొన్నారు. ఈ సదస్సులో 36 దరఖాస్తులు వచ్చాయి. డిఎస్ పెండింగ్ - 03,సర్వే నంబరు మిస్సింగ్ కేసులు 14, ఎక్స్టెంట్ కరక్చన్ - 05,పేరు మార్పిడి - 05, పెండింగ్ మ్యూటేషన్ - 01, ఇతరాలు - 08 వచ్చాయి. ప్రధానంగా సదస్సుకు వార సత్వ, హద్దు పంచాయతీలు, భూములు ఎక్కువ, తక్కువ రికార్డుల్లో నమోదు కావడంతో వివాదాలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ ఎండీ ఫరీరుద్దీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నజీర్, హకీం, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః నేడు శనివారం రోజు జరిగే జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీపడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసులు, మోటారు ట్రాన్స్పోర్ట్ రోడ్డు నిబంధనలు ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్స్, ఇతర పోలీసు సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీపడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎవరైనా తమ కేసులలో రాజీకావాలి అనుకున్న వారు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని, లోక్‌అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నిర్మితమవుతుంది ః జిల్లా కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నిర్మితమవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి అడ్మిషన్ రిజిష్టర్‌లు, హాజరు రిజిష్టర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మొత్తంలో నూతనంగా విద్యార్థులు చేరేలా చూడాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల నుండి ఐదో తరగతి అయిపోయిన విద్యార్థులను వెంటనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరో తరగతిలో చేర్పించే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13 మంది నూతనంగా అడ్మిషన్ పొందారని ఉపాధ్యాయులు వివరించారు. తదుపరి ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న షేక్ ఉమేజా, షేక్ హైరసభలకు అక్షారాభ్యాసం చేపించి ఆంగ్లంలో ఏ,బి,సి,డిలు రాపిచ్చారు. తదుపరి రెండో తరగతిలోని విద్యార్థులకు బుక్స్ యూనిఫామ్ అందజేశారు. ప్రాథమిక స్థాయి నుండే మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిహెచ్‌ఎస్ ఇంచార్జి హెడ్ మాస్టర్ కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధరఖాస్తుల స్వీకరణ

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః రైతుబరోసా పథకానికి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం వట్టిఖమ్మంపహాడ్ రైతు వేదికలో రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి ఆయన మాట్లాడారు. పట్టాదారు పాసుపుస్తకం కట్ ఆఫ్ తేది.05.06.2025 లోపు వచ్చిన రైతులు వానాకాలం రైతుబరోసా పథకానికి అర్హులని తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులు ఈ పథకానికి డాక్యుమెంట్స్ రైతుబరోసా అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ పుస్తకం జిరాక్స్ తమ యొక్క క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకి అందజేయాలని తెలిపారు. రైతుబరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది.20.06.2025 అని వివరించారు. గతంలో రైతుబరోసా పథకానికి డబ్బులు వచ్చిన రైతులు ఎటువంటి దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కె వెంకట్‌రెడ్డి, బి శైలజ, డి మానస, టి ప్రియాంక, రైతులు ధరావత్ సురేష్, శంకర్, ఫుల్‌సింగ్, మట్టపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రుణాలు సకాలంలో చెల్లించాలి మేనేజర్ ప్రవీణ్

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః రైతులు బ్యాంక్‌లో తీసుకున్న పంట రుణాలు చెల్లించాలని తాళ్ళసింగారం ఎస్‌బిఐ మేనేజర్ ప్రవీణ్ అన్నారు. నూతనకల్ మండల పరిధిలోని తాళ్ళసింగార్ గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో రైతులకు పంటరుణాలపై ఎస్‌బిఐ బ్యాంక్ రుణాలు, పథకాలు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని రైతులకు, ప్రజలకు వివరించారు. ఎస్‌బిఐ బ్యాంక్ నిర్వహించే స్కీంలపై, రైతుల లోన్లపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రైతు బ్యాంక్‌లో తీసుకున్న లోన్లు సంవత్సరం లోపు రెన్యూవల్ చేసుకున్నట్లయితే తక్కువ వడ్డీ పడుతుందని దాని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. ప్రతి ఒక్కరైతు పంట నష్టం జరగకుండ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కీంల దరఖాస్తులు చేసుకోవాలని దాని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. ప్రతి ఒక్క ఖాతాదారునికి బ్యాంక్‌లో ఇన్సూరెన్స్ ఉంటుందని దానిని ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఓస్‌లు జ్యోతి లింగ, వీరన్న నాయక్, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంక రణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలం కృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.

# రాజపేటలో ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

## – బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేటలో ప్రభుత్వం ఇంటర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన రాజపేట మండలంలో ఇంటర్, డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసి ఈ ప్రాంత పేద విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. గతంలోఇక్కడి ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ కళాశాల విద్యార్థులు విద్యనభ్యసించరని, ప్రభుత్వం కళాశాలకు ఫీజు రాయితీ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాల మూసివేయడం జరిగిందన్నారు. రాజపేట మండలం నుంచి సుమారు 450 నుంచి 500 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించరు. కానీ వారి పై చదువుల కోసం భువనగిరి, జనగామ,సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాల్లో విద్యని అభ్యసించాలంటే సుమారు 40 నుండి 50 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాలి. ఇక్కడ ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి అనువైన భవనాలు ఉన్నాయి కావున దాన్ని పరిశీలించి. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ తీసుకొని, పేద విద్యార్థులకు న్యాయం చేసి ఇక్కడి సమస్యను విద్యాశాఖ మంత్రి అయిన, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఈ సంవత్సరం విద్యా సంవత్సరమే తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల సాధన కమిటీ కన్వీనర్ జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారాన్ని అరికట్టండి

## అడ్మిషన్ ఫీజు పేరిట 5,000 వసూళ్లు

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ నీ అరికట్టాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి అడ్మిషన్ ఫీజు పేరిట 5000, రూపాయలు అత్యధిక ఫీజు వసూళ్లు చేస్తున్న కూడా ప్రభుత్వ యంత్రాంగం ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు ప్రైవేటు పాఠశాలలో పిల్లల్ని చదివించాలంటే విద్యార్థుల తల్లిదండ్రులకు కత్తి మీద స్వాముల మారిందని ఆయన అన్నారు. పాఠశాలలలోని లక్షల రూపాయల ఫీజులు ఎలా కట్టాలో అని ఆందోళనకరంగా ఉన్నారు ప్రైవేటు పాఠశాల ల్లో చదివే విద్యార్థులకు అండగా ఉండవలసిన ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారి విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక శోభకు గురిచేస్తున్నారు జిల్లా విద్యాశాఖ అధికారులు యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు నిర్ణయించిన ఫీజుకే విద్యార్థులను చదివించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది మిర్యాలగూడలో విద్యా వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ కూడా అరికట్టవలసినటువంటి ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని ఆయన హెచ్చరించారు పేద విద్యార్థులు ప్రైవేటు పాఠశాల లో చదువుకునే దుస్థితి లేకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి ప్రైవేటు పాఠశాలలపై ఒక కమిటీని నిర్ణయించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో ఫీజుల దోపిడి నీ అరికట్టక పోతే మాత్రం అన్ని ప్రజా సంఘాలు ,విద్యార్థి సంఘాలతో ఉమ్మడి కార్యాచరణకు సిద్ధమవుతున్నామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజ్, సిద్ధం రాజు, నాయిని భాస్కర్, అంజి గౌడ్, గంగాధర్, ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బిక్షమయ్య గౌడ్ పరామర్శ

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ :ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ఐలేని జయరాం రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డిల మాతృమూర్తి ఐలేని కమలమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగొని వెంకటేష్ గౌడ్,కొండజు అంజనేయులు,కట్ట శ్రీకాంత్‌గౌడ్,మోటె వెంకటేష్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మావతి అమ్మవారికి

# అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ

భువనగిరి జిల్లా బ్యూరో



అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : రైతు భరోసా పథకం- వానాకాలం 2025లో కొత్తగా పట్టాలు పొందిన రైతులు జూన్ 20 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని చింతపల్లి మండల వ్యవసాయ అధికారిని పి.శ్రావణ కుమారి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ డాక్యుమెంట్స్ సంబంధిత ఏఈఓలకు సమర్పించాలన్నారు. గతంలో డబ్బులు వచ్చిన వారు జిరాక్స్ పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదు.

# విద్యార్థులకు నోటు బుక్స్ యూనిఫామ్ అందజేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షాబ్ నగర్ నందు విద్యార్థులకు ఉచిత పుస్తకాలు నోటు బుక్కులు ఉచిత యూనిఫామ్ ఎమ్మెల్యే చేత అందించడం జరిగింది. మాజీ కౌన్సిలర్ బంటు లక్ష్మీనారాయణ సహకారంతో ప్రహరీ గోడ 50 మీటర్లు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ప్రాథమిక పాఠశాల షాబ్ గర్ నందు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరయ్య, మంగమ్మ హరి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

